## సూచనలు

1.మొదటి గంటకే ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ ప్రార్థన స్థలానికి చేరుకోవాలి. రెండవ గంటకు ప్రార్థన నిర్వహణకు ప్రారంభమవ్వాలి.

2. ప్రార్థన సమావేశానికి ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరు కావాలి. ఆయా తరగతుల వారీగా విద్యార్థులు క్రమశిక్షణతో, వరుసక్రమంలో ఉండేటట్లు తరగతి ఉపాధ్యాయులు చూడాలి.

3. మైకు ఉన్న పాఠశాలలు తప్పని సరిగా వారి **P.A. System** ను ఉపయోగించాలి. క్యాసెట్‌లు ఆధారంగా పిల్లలందరూ రాగయుక్తంగా పాడేట్లు అభ్యాసం చేయించాలి.

4. నేటి సూక్తి కోసం "సూక్తి సుధ" లోనివి గాని, సేకరించిన సూక్తులుగాని, రోజుకు ఒకటి చొప్పున ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయులు / విద్యార్థులు వినిపించాలి.

5. ఉపాధ్యాయులు ప్రార్థనలో విధిగా పాల్గొనాలి. ఉపాధ్యాయులు ఏ కారణం చేతనైనా ప్రార్థనకు హాజరు కాకపోతే వారు ఉదయం పూట సాధారణ సెలవు లేక అర్హతగల్గిన సెలవు పెట్టాలి.

6. వినూత్న కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులను అభినందించాలి. వారు సేకరించిన, రాసిన, గీసిన అంశాలు ప్రదర్శించాలి.

7. ప్రార్థన సమావేశంలో ప్రధానోపాధ్యాయుల సందేశం కోసం కేటాయించిన సమయంలో ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులు/పిల్లలు జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమర యోధుల గురించి లేకు పర్యావరణ మొదలైన అంశాలపై సందేశం ఇవ్వాలి.

## ఇతర సూచనలు

1. **ఆర్.టి.ఇ.** చట్టం ప్రకారం ప్రభుత్వం నుండి వచ్చిన ఉత్తర్వులు లేకుండా ఏ ఉపాధ్యాయుడు కూడా పని దినాలలో పాఠశాలకు గైర్హాజరు కారాదు. అనారోగ్య పరిస్థితుల్లో వైద్య ధృవీకరణ పత్రితో పాటు సెలవు నియమావళిననుసరించి అధికారులు అనుమతితో సెలవు పొందాలి.

2. ఉపాధ్యాయులు సెలవు రోజుల్లో పనిచేస్తున్న ప్రాంతాన్ని విడిచి వెళ్ళవలసివస్తే, ప్రధానోపాధ్యాయుల అనుమతి పొందాలి. తమ చిరునామాను అనుమతి పత్రంలో, సెలవు పత్రంలో స్పష్టంగా రాయాలి. ఇది ప్రధానోపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది. ప్రధానోపాధ్యాయులు సంబంధిత పర్యవేక్షణాధికారి **(MEO/Dy.E.O.)** అనుమతి పొందాలి.

3. ప్రధానోపాధ్యాయులు కూడా సంబంధిత పర్యవేక్షణాధికారి నుండి అనుమతి ఉత్తర్వులు లేదా ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా పని దినాలలో పాఠశాలను వదిలి వెళ్ళరాదు. ప్రభుత్వ అనుమతితో ఏవైనా సమావేశాలకు హాజరై సమావేశానంతరం సంబంధిత అధికారుల నుండి ఉపస్థితి పత్రం తీసుకొని రావాలి. ఇది ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది. (డైరెక్టరు గారి ఉత్తర్వు సంఖ్య 3529/డిపిఇపి/బి2/2012, తేది: 20.8.2005 ప్రకారం)

4. మాస వారీగా నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు విధిగా హాజరుకావాలి. అయితే పాఠశాలను ఈ కారణంగా మూసివేయుటకు వీలు లేదు. అంటే ఒక మాస సమావేశానికి గాని, శిక్షణకు గాని 50 శాతానికి మించి ఉపాధ్యాయులను డిప్యూట్ చేయరాదు. ఒక వేళ ఉపాధ్యాయుడు ఆ సమావేశానికి హాజరు కానట్లైతే, అతను/ఆమె అదే మండలములోని ఇతర స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరు కావాలి.

5. విద్య ప్రమాణాల సాధనకు అనుకూలంగా ప్రణాళిక రూపొందించుకొని, సామాగ్రిని తయారు చేసుకొని వాటిని వినియోగిస్తూ బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.



# ప్రార్థనా సమావేశం - నిర్వహణ - సూచనలు

### "పాఠశాల అసెంబ్లీ నిర్వహణ - పాఠశాల పనితీరుకు దర్పణం"

### పాఠశాల ప్రార్థనా సమావేశం (అసెంబ్లి)లో నిర్వహించాల్సిన అంశాలు

### 1. వందేమాతరం (జాతీయ గేయం) – బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం – వందేమాతరం
సుజలాం – సుఫలాం – మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం ॥వందేమాతరం॥
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళశోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం ॥వందేమాతరం॥

### 2. మా తెలుగు తల్లికి మల్లెపూదండ (రాష్ట్ర గీతం)

– శంకరంబాడి సుందరాచారి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ – మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు, కనుచూపులో కరుణ – చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను – బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి – మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు – త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తీయందనాలు – నిత్యమై నిఖిలమై నిలిచి యుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతి భక్తి – తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మాచెవుల రింగుమని మారుమ్రోగేదాక – నీ ఆటలే ఆడుతాం నీ పాటలే పాడుతాం.
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ !

### 3. (ఎ) ప్రతిజ్ఞ

**(ప్రాథమిక పాఠశాలలు :**
సోమ, మంగళ, బుధ – తెలుగులో; గురు, శుక్ర, శని – ఆంగ్లంలో)
**(ప్రాథమికోన్నత పాఠశాలలు :**
సోమ, మంగళ – తెలుగులో; బుధ, గురు – ఆంగ్లంలో; శుక్ర, శని – హిందీలో)
**(ఉన్నత పాఠశాలలు :**
సోమ, మంగళ – తెలుగులో; బుధ, గురు – హిందీలో; శుక్ర, శని – ఆంగ్లంలో)

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతి వారితోను మర్యాదగా నడుచుకొంటాను. జంతువుల పట్ల దయ కలిగి ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

### प्रतिज्ञा

भारत मेरा देश है और समस्त भारतीय मेरे भाई-बहन हैं। मैं अपने देश से प्रेम करता हूँ और इससे प्राप्त विशाल एवं विविध ज्ञान-भंडार पर मुझे गर्व है। मैं सर्वदा इस देश एवं इसके ज्ञान-भंडार के अनुरूप बनने का प्रयास करूँगा। मैं अपने माता-पिता और अध्यापकों तथा समस्त गुरुजनों का आदर करूँगा और प्रत्येक व्यक्ति के प्रति नम्रतापूर्वक व्यवहार करूँगा। मैं जीव-जंतुओं से भी प्रेमपूर्वक व्यवहार करूँगा। मैं अपने देश और उसकी जनता के प्रति अपनी भक्ति की शपथ लेता हूँ। उनके मंगल एवं समृद्धि में ही मेरा सुख निहित है।

### PLEDGE

**"India is my country; all Indians are my brothers and sisters.**
**I love my country, and I am proud of its rich and varied heritage.**
**I shall always strive to be worthy of it.**
**I shall give my parents, teachers and all elders respect,**
**and treat everyone with courtesy. I shall be kind to animals.**
**To my country and my people, I pledge my devotion.**
**In their well-being and prosperity alone lies my happiness".**

### (బి) విద్యార్థి ప్రతిజ్ఞ

నా పాఠశాల నాకు అత్యంత పవిత్రమైనది. విద్యాబుద్ధులు నేర్పి నన్ను భావిభారత పౌరునిగా తీర్చిదిద్దే గురువులు నాకత్యంత పూజ్యనీయులు. సోదరభావం, సహనం, సద్భావం అలవరచుకుంటూ క్రమశిక్షణతో, బాధ్యతగా, మర్యాదగా మెలిగి నా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, నా పాఠశాలకు పేరు ప్రతిష్ఠలు తెస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.



**ముఖ్య ప్రకటనలు:**

1. ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ మొదటి గంటకే ప్రార్థన సమావేశానికి హాజరు కావాలి.
2. అసెంబ్లీలో ఆయా తరగతుల వారిగా విద్యార్థులు క్రమశిక్షణతో వరుస క్రమంలో ఉండాలి.
3. రోడ్డుకు ఎప్పుడూ ఎడమ ప్రక్కనే నడవాలి.
4. అందరూ రోజూ యూనిఫారం ధరించుకొని రావాలి.
5. గ్రంథాలయం పీరియడ్‌లో గ్రంథాలయ పుస్తకాలు చదవాలి.

### 9. ఉపాధ్యాయుల ప్రతిజ్ఞ

సత్ప్రవర్తన కలిగిన ప్రతిభావంతులైన పౌరులుగా విద్యార్థులను రూపొందించుటలో నా విద్యుక్త ధర్మ నిర్వహణ యందు దీక్ష, పట్టుదలతో కృషి చేసి విద్యాలయమును ఆదర్శవంతముగా నిర్వహించగలనని ప్రతిజ్ఞ చేయుచున్నాను.

### 10. జాతీయ గీతం – రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణ మన అధినాయక జయ హే
భారత భాగ్యవిధాతా !
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగ !
వింధ్య, హిమాచల, యమునా, గంగ,
ఉచ్ఛల జలధి తరంగ !
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిషమాగే!
గాహే తవ జయ గాథా !
జన గణ మంగళ దాయక జయ హే !
భారత భాగ్యవిధాతా !
జయ హే! జయ హే! జయ హే!
జయ జయ జయ జయ హే!

## సత్యమేవ జయతే

మండలం : గన్నవరం
జిల్లా : కృష్ణా
రాష్ట్రం : ఆంధ్రప్రదేశ్

కూర్పు : **పేర్లి దాసు**
మండల రిసోర్స్ పర్సన్
Mobile: **99632 49775**

## 8. ప్రధానోపాధ్యాయుల సందేశం, ముఖ్యప్రకటనలు

**ఉదా:–** నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు 150వ జయంత్యుత్సవాలను మన రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న సందర్భంలో సంఘ సంస్కర్త, దార్శనికుని సంస్కరించుకోవడం ముదావహం.

"దేశమంటే మట్టికాదోయ్ – దేశమంటే మనుషులోయ్"

అంటూ జాతిని చైతన్యపరచిన వైతాళికుడు గురజాడ అప్పారావు.

బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి దురాచారాల్ని ప్రతిఘటిస్తూ గురజాడ రాసిన నాటకం "కన్యాశుల్కం".

బెంగాలీ భాషకు టాగూర్ లాగా తెలుగు సాహిత్యం అభివృద్ధికి గురజాడ కృషి చేశాడు. వ్యావహార భాషా వినియోగానికి గురజాడ పెద్దపీట వేశాడు.

బాల్య వివాహాల వల్ల ఏర్పడే అనర్థాలను తెలియజేస్తూ వీరు రాసిన ఒక అమాయక బాలిక దీనగాథ "పుత్తడి బొమ్మ పూర్ణమ్మ" గేయం. ఈ గేయం తెలుగు వారి హృదయాల్లో శాశ్వతంగా మిగిలిపోయింది. ఈ గేయం ఎంతటి కఠినాత్ముడినైనా కంటతడి పెట్టిస్తుంది.

గురజాడ రాసిన ' మీ పేరేమిటి ?' "సంస్కర్త హృదయం", "మాటామంతీ" మొదలైన రచనలు అనాటి సామాజిక వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టాయి. ఆధునిక తెలుగు సాహిత్యానికి "ముత్యాలసరాలు" పేరుతో రాసిన గేయాలు ఒక నూతన ఒరవడిని సమకూర్చాయి.

విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన శ్రీకృష్ణదేవరాయలు ఎంతటివాడో విజయనగర సంస్థానాధీశుడైన ఆనందగజపతి అంతకు మించినవాడు. రాయల సంస్మరణలో 'భువనవిజయ'మనే సాహితీ సాంస్కృతిక రూపకాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు.

ఇప్పుడు 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆనందవిజయ మనే సాహితీ రూపకాన్ని ఎంతో గొప్పగా ప్రదర్శించాల్సిన అవసరముంది. ఆనందగజపతి దర్బారుకు 'ఆనందవిజయ'మని పేరు. సంస్కృత ఆంధ్ర ఆంగ్ల భాషల్లో ఆయన స్వయంగా రచనలు చేశారు. ప్రాచీన భారతీయ సాంస్కృతిక వారసత్వం కొనసాగడానికి, అర్థధర్మాన్ని నిలుపడానికి ఆయన చేసిన సేవలు నిరుపమానమైనవి.

"కన్యాశుల్కం" నాటక రచనకు ప్రేరకుడిగా నిలిచి ఆంధ్రదేశంలో అప్పుడప్పుడే వ్యాప్తిలోకి వస్తున్న సామాజిక భావవిప్లవానికి కర్ణధారి అయ్యారు. ఆయన కొలువుకూటం సమగ్ర భారతీయ శాస్త్రీయ సాహిత్య కళాసంప్రదాయాలకు పునర్జన్మనిచ్చే కర్మక్షేత్రమైంది. కళావిధులకు, సాహిత్యకారులకు ఆయన కల్పవృక్షమయ్యారు. సంస్కృత భాష విషయంలో ఆయన విజయనగరాన్ని ఇంకొక కాశీ నగరంగా మార్చాడు. తన ఆస్థాన పండితులచేత తెలుగు చేయించి ఆంధ్రభాషా గౌరవాన్ని పెంచాడు. వర్తమాన ఆంధ్రభాషా స్వరూపానికి నిర్ణాయకుడు, అభ్యుదయ సాహిత్యానికి వేగుచుక్క, ఆదర్శ సమాజ స్థాపనకు సూత్రధారి అయ్యారు.



## 4. సూక్తి సుధ

**ఉదా: "నిన్ను నీవు తెలుసుకో – అనుకూల దృక్పథం పెంచుకో"**

జీవితంలో ఏదైనా సాధించాలంటే అనుకూల దృక్పథాలు చాలా అవసరం. ఎంతకఠినమైన గమ్యాన్నైన సాధించడానికి వీలవుతుంది. 'నేను ఇచ్చిన పని చేయగలను. నేను ప్రయత్నిస్తాను' అన్నది చాలా ముఖ్యమైన అంశం. అది ఎంత కఠినమైన గమ్యాన్నైన చేరుకోగలగడానికి దోహదపడుతుంది.

**అడుగు చిన్నది గమ్యం బహుదూరం – అడుగు అడుగుకు దగ్గరవుతుంది గమ్యం**

అన్నాడొక మహాను భావుడు. గమ్యం చేరుకోవడంలో అనుకూల దృక్పథాలు బంగారు బాటలు వేస్తాయి. ఊపిరి పోస్తాయి. అనుకూల దృక్పథాలు మనిషి మూర్తిమత్వాన్ని తీర్చిదిద్దుతాయి. నిరాశ నిస్పృహలను బహుదూరంగా ఉంచడానికి అనుకూల దృక్పథాలు పెంచుకోవడం అవసరం. విషయ సంగ్రహణమొదలు కష్టసాధ్యమయిన తనవంతు పాత్రను విద్యార్థి నిర్వర్తించాలి. రోజురోజు కొద్దికొద్దిగా నేర్చుకోవాలి. తాను విషయాలను గ్రహించగలడనే నమ్మకం. దృక్పథం ఉండాలి. ప్రతివిషయాన్ని కూలంకషంగా నేర్చుకోవడానికి ప్రయత్నించేయాలి. గొప్పగొప్ప శాస్త్రవేత్తలు అనేక సత్యాలు కనుగొనడం వలన సరియైన దృక్పథాలు కలిగి ఉండడం వల్లనే కఠినమైన దానిని సులభతరం చేయగలిగారు.

## 5. పరిశుభ్రత – పచ్చదనం, ఆరోగ్యం పై సూచనలు

**ఉదా:** అంతట వాతావరణం కలుషితం కావడం, అనారోగ్యం పెరిగిపోవడం చూస్తున్నాము. ఈ పరిస్థితులలో పరిశుభ్రత, పచ్చదనం అనే నినాదాలు మనముందుకొచ్చాయి. ప్రస్తుతం ఆ అంశాలు మనకెంతో అవసరమైనవి. మానవుడు కష్టపడి పనిచేసేది ఆరోగ్యంగా, సంతోషంగా జీవించడంకోసమే. అలా ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన వాతావరణం అవసరం. పరిసరాలు మురికి గుంటలతో దుమ్ము ధూళితో నిండిపోతే దోమలు, ఈగలు ప్రబలుతాయి. దానివల్ల ప్రజలకు అతిసారం, మలేరియా, టైఫాయిడ్ వంటి అనేక జబ్బులు వచ్చే అవకాశమున్నది. ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రజలు వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండడమే గాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంట్లో వస్తువుల్ని పాత్రల్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి ముందు చెత్తచెదారం ఊడ్చి ఆకసువంతా ఇరుగు పొరుగువాళ్ళ ఇళ్లముందు పోయకుండా చెత్తకుండీలలో వేసిరావాలి. ఆవిధంగా ప్రతి ఒక్కరూ జేస్తే వీధి, వీధులన్నీ చేస్తే ఊరు, వెరసిదేశమంతా పరిశుభ్రంగా ప్రజలురోగాలకు దూరంగా ఉంచగలిగే అవకాశం ఉన్నది.

పచ్చదనం అంటే చెట్లను అభివృద్ధి చేయడం అన్నమాట. చెట్టుమానవునికి అనాదిగా తోడు నీడ అని చెప్పవచ్చు ఎందుకంటే మానవుడు బ్రతకడానికి అవసరమైన ప్రాణవాయువును (ఆక్సిజన్) అందించేది చెట్టే. పారిశ్రామిక అభివృద్ధి వల్ల అవి వదిలివేసే చెడుగాలులు వాతావరణాన్ని ఎంతో కలుషితం చేస్తున్నాయి. వాహనాల రద్దీ అవి విసర్జించే పొగ రేపే దుమ్ముధూళి, ఫ్రిజ్‌లతయారీ కంపెనీలు విసర్జిస్తున్న కర్బనాలు వంటి పదార్థాలు హానికరంగా తయారయ్యాయి. సూర్యుని నుండి నేలకు వస్తున్న అతినీల లోహిత కిరణాలనుండి భూమ్మీద ఉన్న జీవకోటిని రక్షిస్తున్న "ఓజోన్‌పొర"కు రంధ్రం పడేలా చేశాయి. ఈ ప్రమాదం నుండి మనల్ని రక్షించగలిగేవే చెట్లు, అందుకే చెట్లునాటడం ఒక ఉద్యమంలా సాగాలి. కేవలం అడవుల్లోగాక ఇంటింటా, బాటలకిరువైపులా అవకాశమున్నచోటల్లా చెట్లునాటాలి. అది సామాజిక అడవుల పెంపకంగా మారాలి. ఆ విధంగా పచ్చదనం అంతటా నిండిన రోజే మానవాళికి లేదా జీవకోటికంతా మనుగడ ఉంటుంది. లేకపోతే ఎంతో ప్రమాదం. ఇంతటి ప్రమాదంనుంచి రక్షిస్తాయి కనుక చెట్లు ప్రగతికి మెట్లు.

## 6. నేటి వార్తలలోని ముఖ్యాంశాలు, స్థానిక వార్తలు

(సమాచార కమిటీ వారు – వార్తలు చదవాలి, బడి మానివేసిన పిల్లల వివరాలు హెచ్.యం.కి తెలుపాలి, పిల్లల పరిశుభ్రత పరిశీలించాలి, ముందు రోజు మాపనం చేసిన కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రత చదవాలి, ప్రతిరోజు ప్రార్థన కంటే ముందు వర్షమాపనిని పరిశీలించి వర్షపాత వివరాలు వార్తల్లో చదవాలి)

**ఉదా: అంతర్జాతీయం:**

- ఒబామా..... ఇక చాలు. కక్ష సాధింపు చర్యలు ఆపండి, వీకిలిక్స్ వ్యవస్థాపకులు అసాంజే స్పష్టీకరణ. లండన్‌లోని ఈక్వెడార్ ఎంబసీ నుంచే ప్రసంగం.
- జపాన్, చైనాల మధ్య ఉద్రిక్తత.
- చైనా సముద్ర గర్భంలో పురాతన సంపద. ఐదు వందల ఏళ్ళ క్రిందట మునిగినిన నౌక నుంచి 30 వేల వస్తువుల వెలికితీత.

**జాతీయం :** గుర్తింపు కార్డు లేకుండ రైలెక్కితే కష్టం ! ద్వితీయ శ్రేణి ప్రయాణీకులకూ తప్పనిసరి.

- బొగ్గు కుంభ కోణం పై నిలదీస్తాం – భా.జ.పా. అగ్రనేత వెంకయ్యానాయుడు.
- రాష్ట్రపతి, ప్రధాని, రంజాన్ శుభాకాంక్షలు.



**క్రీడలు :** వి.వి.యస్.లోని ఆ లక్షణం నాలో లేదు – సచిన్.

- సంతోషమే .. సంతృప్తి లేదు – సైనా అత్యుత్తమ ఆట తీరురావాల్సి ఉంది – సచిన్.
- క్రీడారత్నాలు విజయ్, యోగీశ్వర్.

**రాష్ట్రీయం :** గవర్నర్, ముఖ్యమంత్రి రంజాన్ శుభాకాంక్షలు.

- జనన, మరణ ధృవీకరణ ఖరీదే–తొలి 4 కాపీలకు రూ.40/–, ఆ తర్వాత రూ.100/–
- దర్శనంలో ధర్మం మేది ! వెంకన్న సన్నిధిలో సామాన్యులపై నిర్దయా – ప్రత్యేక ప్రవేశ దర్శనం వేళలు కుదింపు.
- ఎట్టకేలకు నోటిఫికేషన్ – ఇంజనీరింగ్ ప్రవేశాల కౌన్సిలింగ్‌కు రంగం సిద్ధం.
- మహిళలకు వడ్డీలేని రుణాలు – రాష్ట్రంలో 1.40 కోట్ల మందికి ప్రయోజం – సి.ఎం.
- మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 68వ జయంతి – సి.ఎం. ఘననివాళి.

**స్థానికం :** గన్నవరం విమానాశ్రయంలో ప్రముఖులు – రాష్ట్ర ఆసెంబ్లీ స్పీకర్, సి.ఎం.

- నెలవంక మెరిసింది – రంజాన్ వేళ మురిసింది.
- ఘనంగా ఛాయా చిత్ర దినోత్సవం.
- పేద విద్యార్థులకు "స్రవంతి" ఆర్థిక సాయం.
- విద్యార్థుల సమగ్రాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం. – యం.ఇ.ఓ. జయబాబు

**వాతావరణం : గరిష్ఠం – 34.2, కనిష్ఠం – 23.5 : వర్షపాతం – పొడిగా ఉంది.**

## 7. Thought for the day లేదా మా ప్రశ్న – మీ జవాబు (G.K. ప్రశ్న)

**ఉదా:** ప్రశ్న : ఉల్లిపాయలు కోస్తుంటే కళ్ల నుంచి నీరుకారుతుంది. ఎందుకు ?

జవాబు : శాస్త్రీయంగా ఉల్లిపేరు ఎలియం సిపా **(Allium Cepa)**. మామూలు కంటితో కూడా చూడ్డానికి వీలైనా పెద్ద జీవకణాలు ఉల్లిపాయ పొరల్లో ఉంటాయి. కోసినప్పుడు కన్నీళ్లు తెప్పించే పదార్థాలను, కంటిలోని వాయురూపంలో చేరితే కన్నీళ్లు కలిగించే రసాయనాలనీ నేత్ర బాష్పదకారకాలు **(Lachrymatory Agents)**అంటారు. ఉల్లిపాయ కణాల్లో గంధక పరమాణువులుండే ఆమైనోఆమ్లాలు కొన్ని ఉంటాయి. అందులో అల్లీన్ **(Allin)** ఒకటి. అలాగే అల్లినేస్ **(Allinese)** అనే ఎంజైమ్ కూడా ఉంటుంది. ఉల్లిపాయను కోసినప్పుడు అందులోని కణాలు తెగిపోవడం వల్ల ఇవి బయటపడి గాలిలోని ఆక్సిజన్ సమక్షంలో చర్య జరిగి సల్ఫినిక్ ఆమ్లాలు ఏర్పడతాయి. వెంటనే ఇవి ఉల్లిలోని మరో ఎంజైమ్ వల్ల 'ఎస్ – ఆక్సైడ్' అనే వాయు రూప పదార్థంగా మారుతుంది. ఇది గాలిలో వ్యాపించి కంటిని చేరితే కంటిలో ఉన్న నాడీతంతులు స్పందించి 'మంట' పుట్టిన భావన కలుగుతుంది. వెంటనే ఆ మంటను నివృత్తి చేయడానికి మెదడు కన్నీటి గ్రంధుల్ని **(Lachrymatory Glands)** ప్రేరేపించి కన్నీరు కలిగిస్తుంది.